నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బాలానగర్, నవంబర్ 15 : 33/11 కేవీ మరమ్మతు పనులు, చెట్లకొమ్మల తొలగింపు కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉం టుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్ (సీబీడీ) ఏడీఈ పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం 10 : 30 నుంచి 11 గంటల వరకు గౌతంనగర్, రాంరాజ్ నగర్ ఫీడర్ల పరిధిలోని గౌ తంనగర్, ఓల్డ్ ఏయిర్‌పోర్ట్ రోడ్, గౌతంనగర్, ఎన్ఎస్‌కేకే హైస్కూల్, శ్రీసాయినాథ్ నగర్, మహరా నగర్, రాంరాజ్ న గర్, ఎండీఎఫ్ రోడ్, శంకర్ ఎన్‌క్లేవ్, సమతానగర్ ప్రాంతాల్లో, ఉదయం 10 నుంచి 11 గంటల వరకు మహాత్మా న గర్ ఫీడర్ పరిధిలోని మహాత్మా నగర్, బాపూజీ నగర్, సౌజన్య కాలనీ, సీతారాంపురం, జయ నగర్, శ్రీసాయి రెసిడె న్సీ, ప్రీతి అపార్ట్‌మెంట్, కెనరా బ్యాంక్, బాలాజీ ఎన్‌క్లేవ్, సునయన టవర్స్ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుంచి సా యంత్రం 5 గంటల వరకు పంచవటీ కాలనీ ఫీడర్ పరిధిలోని హస్మత్‌పేట, బా పూజీ నగర్, భావన కాలనీ, ధనలక్ష్మి కాలనీ, మల్లని కాలనీ, ఎస్ఎస్‌వీ ఫంక్షన్ హాల్, వి కాస్ గ్లాస్ నియర్ పంచవటీ కా లనీ, పవిత్ర ద వాఖాన, బాపూజీ నగర్, స్టార్ సూపర్ మార్కెట్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

మియాపూర్, నవంబర్ 15 : 11 కేవీ జన్మభూమి కాలనీ ఫీడర్ పరిధిలో లైన్ల మరమ్మతు కారణంగా జన్మభూమి కాలనీ, కమల మ్మ నగర్, దత్తాత్రేయ కాలనీ, మహరా జ్ బండ, గుడ్ విల్ హోటల్, భారతీయ స్కూల్ పరిసరాల్లో శనివారం ఉ దయం 11 నుంచి సాయంత్రం 4 : 30 వరకు విద్యుత్ సరఫరా నిలిపేయనున్నట్లు భాగ్యనగర్ సె క్షన్ ఏఈ షాబాద్ శుక్రవారం తెలిపారు.

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 15 : వసంతనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ల మరమ్మతు పనులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వాణి తెలిపారు. నేడు ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వసంతనగర్, భగత్‌సింగ్ నగర్ ఫేజ్ –11, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ, సర్దార్‌పటేల్ నగర్, వెంకటరమణ కాలనీ, గోకుల్ ప్లాట్స్, ధర్మారెడ్డి కాలనీ ఫేజ్–2, సీబీసీ ఐడీ కాలనీ, మెడోల్యాండ్స్, ఎస్ఎస్ కాలనీ, డైమండ్ హిల్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

కూకట్‌పల్లిలో..

కూకట్‌పల్లి సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ చైతన్య తెలిపారు. నేడు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బాలకృష్ణ నగర్, శ్రీకృష్ణ నగర్, లక్ష్మీనగర్, వెంకట్‌రావు నగర్, మెడికల్ సొసైటీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

భక్తిశ్రద్ధలతో.. కార్తిక పూజలు

సామూహిక పూజల్లో పాల్గొన్న భక్తులు

హైటెక్‌సిటీ పద్మశాలి అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తికమాస వనభోజనాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు

దుండిగల్, నవంబర్ 15 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో శుక్రవారం కార్తిక పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన వేడుక కావడంతో శైవభక్తులు ఉదయం నుంచే శివాలయాలకు పోటెత్తారు. దీంతో నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల పరిధిలోని ఆలయాలు భక్త జనసందోహంతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో అర్చనలు, అభిషేకంతో పాటు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. సాయంత్రం వేళల్లో మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. నిజాంపేట్ వాటర్ ట్యాంక్ సమీపంలోని మల్లన్నగుడి (శివాలయం) లో శుక్రవారం కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు తెల్లవారు జాము నుంచే పూజలు చేశారు.

బొటానికల్‌లో ఆదివారం పద్మశాలి వనభోజనాలు

శేరిలింగంపల్లి, నవంబర్ 15 : హైటెక్ సిటీ పద్మశాలి అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తిక మాస వనభోజనాలు కొత్తగూడ బొటానికల్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు రాపోలు జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు, ప్రముఖులు, అధికారులు పాల్గొంటారని, సైబరాబాద్ ప్రాంతంలోని పద్మశాలి సోదరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు శుక్రవారం ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసి ఆహ్వానపత్రాలు అందజేస్తున్న ప్రజలు

దుండిగల్, నవంబర్ 15 : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన సంఘాల సభ్యులు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించడంతో పాటు వాటిని పరిష్కరించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం తమ ఇండ్లల్లో జరిగే శుభకార్యాలకు హాజరు కావాలంటూ ఎమ్మెల్సీ రాజుకు పలువురు ఆహ్వానపత్రికలు అందజేశారు.

శ్రీహరినగర్‌లోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం క్యాంపు ఆఫీస్‌లో ఎమ్మెల్యే కృష్ణారావుకు శ్రీహరి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. శ్రీహరినగర్‌లో తాగునీరు, డ్రైనేజీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జయరాజ్, కాలనీవాసులు ఉన్నారు. **- కేపీహెచ్‌బీ కాలనీ**

ఆలోచనలకు అనుగుణంగా ప్రోత్సహించాలి

విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని ఆర్టస్ ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకుడు, విద్యావేత్త డాక్టర్ ప్రసన్న మండవ అన్నారు. శుక్రవారం సాయంత్రం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాలలోని ఆడిటోరియంలో ఆర్టస్ ఇంటర్నేషన్ స్కూల్ లోగో, బ్రొచర్ ఆవిష్కరించారు. ప్రముఖులు నాగ తుమ్మల, రాజ్ యార్లగడ్డ, దాసరి కరుణాకర్ రావు, మహేశ్ పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. **- శేరిలింగంపల్లి**

పిల్లలకు దుప్పట్లు పంపిణీ

బాలల దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్‌టీఆర్ నగర్ బేతెల్ గాస్పల్ చర్చి పాస్టర్ గోపి ఆధ్వర్యంలో శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. డివిజన్ కాంగ్రెస్ నాయకుడు దొడ్డ రామకృష్ణ గౌడ్ హాజరై పిల్లలకు అందజేశారు. మల్లేశ్, ఫారూక్, ఖలీం, వెంకటకృష్ణ, సారా, డానియల్, భరత్, నగేశ్ పాల్గొన్నారు. **- మియాపూర్**

నేరాల నియంత్రణకు.. సీసీ కెమెరాలు

బాలానగర్, నవంబర్ 15 : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని బాలానగర్ సీఐ నరసింహరాజు పేర్కొన్నారు. శనివారం బాలానగర్ పీఎస్‌లో సీఐ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకు 499 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరముందని, కాలనీలు, బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్ల కమిటీ సభ్యులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానితులు ఎదురైనపుడు డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, బాలానగర్ పీఎస్ పరిధిలో ఆలయాలు 34, చర్చీలు 18, చిల్లాలు 6, దర్గాలు 5, మసీద్‌లు 22, గురుద్వార 1 ఉన్నట్లు తెలిపారు. అద్దెకు ఉండే వారి ఆధార్, ఫొటోలు తీసుకోవాలని యజమానులకు సూచించారు.

బాలానగర్ పీఎస్ పరిధిలో 4 సెక్టార్లు

బాలానగర్ పీఎస్ పరిధిలో 4 సెక్టార్లు ఉన్నట్లు సీఐ నర్సింహరాజు పేర్కొన్నారు. సెక్టార్ –1 ఎస్సైగా సుభాష్ విధులు నిర్వహిస్తున్నారు. బాలానగర్ విలేజ్, కమ్మరిబస్తీ, సిక్కుల బస్తీ, దామోదరం సంజీవయ్యకాలనీ, అంబికా కాలనీ, రాజు కాలనీ, సీబీఆర్ నగర్, కల్యాణి నగర్, సాయిన గర్, వినాయక్ నగర్, నవజీవ న్‌నగర్, గీతాన గర్, ఫిరోజ్ గూడ, పూల్ బాగ్‌కాలనీ ఉన్నాయి. సెక్టార్ 2 ఎస్సైగా హాజి మియా విధులు నిర్వహిస్తున్నారు. సెక్టార్ పరిధిలోని ప్రాంతాలు గౌతంనగర్, నాగార్జున కాలనీ, అక్షయ్‌ఎన్‌క్లేవ్, శోభన కాలనీ, కోమటి బస్తీ, బాలానగర్ కో ఆపరేటివ్ సొసైటీ, ఎస్‌వీసీఐ, బాలానగర్ ముంబై రహదారికి ఇరువైపుల ఉన్న పారిశ్రామికవాడ ప్రాంతాలున్నాయి. సెక్టార్ 3, సెక్టార్4, ఎస్సైగా సీహెచ్ రాం నారాయణ్ విధులు నిర్వహిస్తున్నారు. సెక్టార్ 3లోని ప్రాంతాలు, హెచ్ఏఎల్ గేట్, ఐడీపీఎల్ టౌన్ షిప్, పాపయ్యయాదవ్‌నగర్, రాంరెడ్డినగర్, పద్మానగర్ ఫేజ్ –1, ఉన్నాయి. సెక్టార్ 2లోని ప్రాంతాలు ఉషా కంపనీ, టెకంషె కంపనీ, డీమార్ట్, ఆదర్శనగర్, గిరినగర్, గురుమూర్తినగర్, రంగారెడ్డి నగర్, పంచశీలకాలనీ ఉన్నాయి.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్ధర్‌నగర్ లో జరుగుతున్న నిర్మాణ పనులను శుక్రవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, బాబా, సయ్యద్ హమీద్, సలీం పాల్గొన్నారు. **- అల్లాపూర్**

ఇన్‌కాయిస్‌ను సందర్శించిన బిర్లా ట్రస్ట్‌ప్రతినిధులు

ఇన్‌కాయిస్ సందర్శన

దుండిగల్, నవంబర్15 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్ సమీపంలోని ఇన్‌కాయిస్ (భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం)ను బిర్లా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నిర్మలా బిర్లా, బిర్లా సైన్స్ సెంటర్ డైరెక్టర్ డా.కేఎం.రెడ్డి శుక్రవారం సందర్శించారు. సంస్థ డైరెక్టర్ డా.బాలకృష్ణన్ నాయర్ తాము అందిస్తున్న సేవలను బిర్లాట్రస్ట్ ప్రతినిధులకు వివరించారు. ఇన్‌కాయిస్ అందిస్తున్న సేవలపై బిర్లాట్రస్ట్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. బిర్లా సైన్స్ కేంద్రాల్లో తమ ఇన్‌కాయిస్ అందిస్తున్న సేవలను ప్రదర్శిస్తే బాగుంటుందని డా.బాలకృష్ణన్ నాయర్ పేర్కొన్నారు.

బిర్లా సైన్స్ కేం ద్రాల్లో ఇన్‌కాయిస్ సేవలను ప్రదర్శిస్తామని బిర్లా ట్రస్ట్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఇన్‌కాయిస్ శాస్త్రవేత్త ఎన్.శ్రీనివాసరావు సమన్వయకర్తగా వ్యవహరించిన కార్యక్రమంలో సంస్థ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు శ్రీంగం, అసిస్టెంట్ మేనేజర్ దాసరి ప్రసాద్, హైదరాబాద్ బిర్లా సైన్స్ సెంటర్ సీఏ శ్యామ్ కోఠారి పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల చోరీ..ఇద్దరి అరెస్టు

శేరిలింగంపల్లి, నవంబర్ 15 : ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న ఇద్దరిని గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు గచ్చిబౌలి పీఎస్‌లో మీడియా సమావేశంలో ఏసీపీ శ్రీకాంత్ వివరాలు వెల్లడించారు. బహదూర్‌పుర కిషన్‌బాగ్ సిక్‌చౌనికి చెందిన డ్రైవర్ సర్దార్ కరణ్‌వీర్ సింగ్‌కు వరుసకు సోదరుడు ఎస్ఆర్ నగర్ బీకే గూడకు చెందిన సర్దార్ జగ్ జోత్‌సింగ్ స్విగ్గీబాయ్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అన్నదమ్ములు చోరీలను వృత్తిగా ఎంచుకున్నారు. కరణ్‌వీర్ సింగ్ హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని.. పంజాగుట్ట, హుమాయున్ నగర్, బేగం బజార్ పీఎస్‌ల పరిధిలో, సంగారెడ్డి, సైబరాబాద్ కమిషనరేట్‌లోని కూకట్‌పల్లి పీఎస్‌ల పరిధిలో చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడు. జోత్‌సింగ్ సైబరాబాద్ కమిషనరేట్‌లోని మియాపూర్, మాదాపూర్, రాంచంద్రా పురం, చందానగర్, కేపీహెచ్‌బీ, జీడిమెట్ల పీఎస్‌ల పరిధిలో ఇండ్లలో చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లివచ్చాడు. కుత్బుల్లాపూర్ పీఎస్ పరిధిలో ఎన్‌డీపీఎస్ కేసులో జైలుకు వెళ్లివచ్చాడు. జైలులో కలిసిన ఇద్దరు విడుదలయ్యాక ద్విచక్రవాహనాలు దొంగిలించాలని నిర్ణయించుకున్నారు.

ఈ నెల 5న గచ్చిబౌలి పీఎస్ పరిధిలోని సుదర్శన్ నగర్ కాలనీలో ఇంటి ఎదుట పార్క్‌చేసి ఉన్న యమహా, రాయల్ ఇన్‌ఫీల్డ్‌ను వారు దొంగిలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీసీటీవీ ఫుటేజీ పరిశీలించి కరణ్‌వీర్ సింగ్, జోత్‌సింగ్‌లను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద రూ. 3,50,000 విలువ గల ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ హబీబ్‌ఉల్లాఖాన్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసిన డీఐ రాజేశ్‌ను ఈ సందర్భంగా మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్ అభినందించారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

దుండిగల్, నవంబర్ 15 : గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన దుండిగల్ పీఎస్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్‌పల్లిలోని కాకతీయ లే అవుట్‌లోని నిర్మానుష్య ప్రాంతంలో ఓ మహిళ మృతదేహం పడిఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే సిబ్బందితో కలిసి అక్కడకు వెళ్లిన ఎస్సై శంకర్ మృతదేహాన్ని పరిశీలించగా ఒంటిపై కమిలిన గాయాలుండటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల కోసం ప్రయత్నించగా.. ఆధారాలు లభించకపోవడంతో గుర్తుతెలియని మృతదేహంగా పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని గాంధీ వైద్యశాల మార్చురీకి తరలించారు. పోస్ట్‌మార్టం రిపోర్ట్‌వస్తే గాని ఏం జరిగి ఉంటుందనేది వెలుగులోకి వస్తుందని పోలీసులు పేర్కొంటున్నారు. మృతురాలు 40–45 ఏండ్ల మధ్య ఉంటుందని, ఒంటిపై ఉన్న చిలకపచ్చ రంగు చీరపై ఆరెంజ్, గ్రీన్ కలర్ ఫ్లవర్స్ ఉన్నాయని, అదే కలర్ జాకెట్‌తో పాటు తెలుపు లంగా, నలుపు లో దుస్తులు ధరించి ఉందన్నారు. వివరాలు తెలిసిన వారు దుండిగల్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

ఇగ్నో ప్లానింగ్ కమిటీ మెంబర్‌గా

హెచ్‌సీయూ ప్రొఫెసర్

కొండాపూర్, నవంబర్ 15 : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ప్రొఫెసర్ వీ వెంకటరమణ ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) ప్లానింగ్ బోర్డు మెంబర్‌గా ఎంపికైనట్లు వర్సిటీ యాజమాన్యం శుక్రవారం తెలిపింది. ప్లానింగ్ బోర్డు కమిటీ యూనివర్సిటీ కార్యకలాపాల రూపకల్పనలో కీలక భూమిక పోషిస్తుందని, కాగా మూడేండ్ల పాటు ఈ కమిటీ కొనసాగనున్నట్లు తెలిపింది. ఉన్నత విద్యలో ఉత్తమ సేవలందించిన వారిని గుర్తించి, ఈ కమిటీలో సభ్యులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు.

నేడు డయల్ యువర్ ఆఫీసర్

బాలానగర్ : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు డిపోల పరిధిలో ప్రయాణికుల సమస్యలు పరిష్కరించడానికి శనివారం డయల్ యువర్ ఆఫీసర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కూకట్‌పల్లి డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆర్.కవిత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల సమయంలో కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి, జీడిమెట్ల, మియాపూర్ – 2, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) మేడ్చల్ డిపో ప్రాంతాల ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నంబర్ 9959226148కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని సూచించారు.

మాదాపూర్ : చాంపియనషిప్‌గా నిలచిన కుంగ్‌ఫూ క్రీడాకారిణికి హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అభినందించి నగదు అందజేశారు. పీజేఆర్ స్టేడియం క్రీడాకారిణి పూజిత పటాన్‌చెరులో నిర్వహించిన పోటీల్లో జాతీయ కరాటే, కుంగ్ ఫూ పోటీల్లో చాంపియన్ ట్రోఫీని సాధించింది. హఫీజ్‌పేట్ డివిజన్‌లోని హుడా కాలనీకి చెందిన హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో క్రీడల్లో పూజిత, కోచ్ లక్ష్మణ్‌ను హోప్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కుమార్ అభినందించి రూ. 5 వేల నగదును అందజేశారు. రెడ్డి ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

ఎన్యూమరేటర్‌కు వివరాలు తెలియజేస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

మోతీనగర్‌లో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ నివాసంలో సర్వేను పరిశీలిస్తున్న డీసీ వంశీకృష్ణ

దుండిగల్ : సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించి వివరాలు అందజేయాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాచుపల్లి హిల్ కౌంటిలోని మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి నివాసం వద్ద నిర్వహించిన సర్వేలో మేయర్ పాల్గొని ఎన్యూమరేటర్‌కు వివరాలు అందించారు. సర్వే ద్వారా ఎవరికి ఇబ్బంది ఉండదని, అపోహలు పెట్టుకోకుండా ఎన్యూమరేటర్లకు సహకరించాలని సూచించారు.

కేపీహెచ్‌బీ కాలనీ : సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలని మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ బి.వంశీకృష్ణ అన్నారు. మోతీనగర్‌లోని బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ నివాసంలో సమగ్ర కుటుంబ సర్వేలో వివరాల సేకరణను డీసీ వంశీకృష్ణ పరిశీలించారు. డీసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు... సర్కిల్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి.. కుటుంబాలను చెందిన వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. కానీ.. కొన్నివర్గాల ప్రజలు అనుమానాలతో సర్వేకు సహకరించడం లేదని, సర్వేతో ప్రజలకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీహో మురళి, ఎన్యూమరేటర్ ఉన్నారు.

హైటెక్స్‌లో అట్టహసంగా కామిక్ కాన్

ఆకట్టుకుంటున్న కాస్‌ప్లేయర్స్

మాదాపూర్, నవంబర్ 15: ఆన్‌లైన్ గేమింగ్ ఇన్‌ఫ్లుయేన్సర్‌లతో పాటు పలు రకాల విచిత్ర వేషధారణతో డ్యాన్సులు చేస్తు కాస్‌ప్లేయర్లు సందర్శకులను ఆకట్టుకున్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శుక్రవారం కామిక్ కాన్ – 2024 అట్టహసంగా సాగింది. అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన డీజే ఎవ్‌డోకియా ఎలక్ట్రిఫైయింగ్ సెట్‌తో సందర్శకులను ఉషారెత్తించారు. డ్రీమ్ హక్ ఇండియా 2024 యొక్క మీట్, గ్రీట్ జోన్ మొదటి రోజు కేతన్ పటేల్(కే 18), హర్మన్‌దీప్ (మావీ), అంకితా చౌహన్ (అంకితా సి), సన్నీ జా (పితానీ ప్లేస్) వంటి భారతీయ చిహ్నాలు, స్ఫూర్తిదాయక కథనాల ద్వారా ఆకర్శిస్తున్నాయి. 17 వరకు కొనసాగనున్న కామిక్‌కాన్‌లో ఆన్‌లైన్ గేమింగ్ , ఫిజికల్ గేమ్ ఆడుతు యువకులు ఉత్సాహంగా గడిపారు. కామిక్ కాన్ వైబ్‌తో సజావుగా మిళితమై, బ్రాండ్ సిగ్నేచర్ బ్లూ థీమ్ డిజైన్‌ను కలిగి ఉండేలా రూపొందించారు. ఇండియా యమహ మోటార్ కామికాన్ ఇండియా దేశంలోని ప్రముఖ పాప్ కల్చర్ ఈవెంట్‌లో తొలిప్రదర్శనను అందించింది. యమహ ఎక్స్పీరియన్స్ జోన్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇంటరాక్టివ్ ఫీచర్లతో ఆకట్టుకున్నది. బైకర్లు బుద్ధ ఇంటర్నేషనల్ సర్క్యూట్ కోర్సుల్లో రేసింగ్‌ను అనుభవించడానికి మోటో జీపి గేమ్‌లున్నాయి. తది డార్క్ సైడ్ ఆఫ్ జపాన్ అనే దాన్ని ట్యాగ్‌లైన్ చేస్తు సందర్శకులు యమహ యొక్క హైపర్ నేకెడ్ ఎంటీ 15లో సయురాయ్ క్యారెక్టర్లు మోటార్ సైకిల్‌తో సెల్ఫీలు దిగుతు సందడి చేశారు.

నా మొదటి కారు మారుతినే

సిటీబ్యూరో, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): తనకు మారుతి కారు డ్రైవ్ చేయడం ఇష్టమని ప్రముఖ సినీ నటి ఇషారెబ్బ అన్నారు. శుక్రవారం కొండాపూర్‌లోని జెమ్ మోటార్స్ షోరూంలో మారుతి సరికొత్త స్విఫ్ట్ డిజైర్ కారును జెమ్ మోటార్స్ సీఈవో కల్పనారావుతో మార్కెట్లోకి విడుదల చేశారు. ఇషా మాట్లాడుతూ.. తాను మొదటిసారిగా కొన్నది మారుతి కారే అని అన్నారు. జెమ్ సీఈవో కల్పనరావు మాట్లాడుతూ.. కొత్త స్విఫ్ట్ డిజైర్ కారులో 6ఎయిర్‌బ్యాగ్స్ స్టాండర్డ్‌గా అందిస్తున్నారని, మ్యానువల్ ట్రాన్స్‌మిషన్‌లో మైలేజ్ 24.79 కె.ఎం.పి.ఎల్., సి.ఎన్.జి.లో 33.73 కె.ఎం.పి.ఎల్., ఎ.జి.ఎస్.లో 25.71 కె.ఎం.పి.ఎల్.గా ఉన్నట్లు వివరించారు. కారు ఎక్స్‌షోరూమ్ ధర రూ.6.79లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client namely **PALLA VENKATESHWARLU** (AADHAAR No. 4771 8874 1714) is purchasing the Property bearing **Flat bearing No.203** in Second Floor, of **"SAI BALAJI SHELTERS"**, with built up area of **990 Square Feet**, Including Common Area and Car Parking, along with undivided share of land admeasuring **27 Square Yards** or 22.57 Square Meters, out of 443 Square Yards, on Plot No.45 & 46, in Survey No.69, situated at **ANAND NAGAR COLONY, KONDAPUR VILLAGE**, Serilingampally Mandal, Under GHMC Serilingampally Circle, Ranga Reddy District, Telangana State from it's Legal Owner and peaceful Possessor namely **DASARI RAGHU,** S/o. D. KISTAIAH and my Client has also paid substantial sale consideration amount to the above said seller for purchase of above said property.

Any person/s or any organization is having any right, title, interest, claim, Charge or Demand, Mortgage/s with Holding of any Original Documents, Hypothecation, Liens, Gift, Prior Agreements, any Token Advances, any type of Financial Issues, any type of Issues with family Members or any type of Court cases on the aforesaid Property may intimate their objections in writing with relevant documents to contact me in below mentioned address within **SEVEN (7) DAYS** from the date of this publication or else my client will proceed with sale transaction and also Registering the above said Property in my client favour at concerned Registration office, thereafter no claims of whatsoever nature shall not be entertained.

Sd/- **S.VENKAT RAO M.COM, LL.B.**
Advocate
Plot No.1, Kondapur "X" Road, Serilingampally, Hyderabad.
Cell: 9848247466.

PUBLIC NOTICE

General Public is hereby informed that my client **HAMEED KHAN** is intending to purchase and acquire the property i.e., open **Plot No. 1023-B**, in Survey No. **201**, admeasuring **150.00**, Square Yards or **125.4** Square Meters, situated at **SRIRAM NAGAR, Kondapur Village,** Serilingampally Mandal under GHMC, Serilingampally Circle, Ranga Reddy District, Telangana State, from its lawful owner, title holders, claimants & peaceful possessor **Mrs. GRANDHI SUDHA RANI,** W/o. Kolli Nella Syam and my client before completing this transaction is calling for public objections, if any, by way of this public notice.

Therefore, any person or persons having valid objections, rights, claims and interests whatsoever in this regard shall contact the undersigned within (7) days from the date of this publication along with all relevant documents in support of their objections, claims and interest in respect of property hereunder mentioned failing which my client will complete the transaction with the above name lawful owners, deeming that no one have any rights, title, claims and interest whatsoever in the said property hereunder mentioned.

DESCRIPTION OF PROPERTY

All that the part of open **Plot No. 1023-B,** in Survey No. **201,** admeasuring **150.00,** Square Yards or **125.4** Square Meters, situated at **SRIRAM NAGAR,** Kondapur Village, Serilingampally Mandal under GHMC, Serilingampally Circle, Ranga Reddy District, Telangana State and bounded as follows:- NORTH: 30'-0" Wide Road, SOUTH: Plot No. 1014, EAST: Plot No. 1022 and WEST: Plot No. 1023/1.
Date: 11-11-2024

Sd/- **Zabi Ur Rahaman Khan,** B.Com, LL.B, Advocate
Office # H.No.4-3-143/2, Above Westside, 3rd Floor, Pillar No. 124, Attapur Main Road, Hyderabad-40.
Ph: 040-24017777